COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 11 ఆగస్టు, 2022.

## గోరంట్ల మాధవ్ పై చర్య తీసుకొని మహిళల గౌరవాన్ని కాపాడండి
## : సిపిఐ(ఎం) డిమాండ్

ఉన్నత స్థాయి పదవిలో ఉండి రాష్ట్ర ప్రతిష్టను, మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించపరిచేలా అసభ్యంగా ప్రవర్తించిన హిందూపురం యం.పి. గోరంట్ల మాధవ్‌పై చర్య తీసుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

నాలుగు రోజులుగా ఈ సమస్య రాష్ట్రమంతా ఆందోళనకు గురిచేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అతనిపై ఎలాంటి చర్యా తీసుకోలేదు. పూర్తి సమాచారం రాబట్టకుండా వెనుకేసుకురావడం గర్హనీయం. ఫోరెన్సిక్ పరీక్షకు పంపకుండానే జిల్లా ఎస్పీ వీడియో ఒరిజినల్ కాదని ప్రకటించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది. అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి ఒక బాధ్యత కలిగిన పోలీసు అధికారి ఇలా ప్రకటించడం అన్యాయం. ఇద్దరి మధ్య సంభాషణను మూడో వ్యక్తి రికార్డు చేశారంటున్న ఎస్పీ అది మార్ఫింగ్ అని చెప్పలేక పోయారు. దాని ఆరిజిన్ తెలుసుకోడానికి పోలీసు ఏమీ చేసిందో కూడా ఎస్పీ చెప్పలేక పోయారు. ఇది ఫేక్ అంటున్న మాధవ్ ఎందుకని పోలీసుకు ఫిర్యాదు చేయలేదో ఎస్పీ గారు చెప్పాలి. తాను నిర్దోషి అయితే స్వయంగా ముందుకొచ్చి తన ఫోనును అప్పగించి పరీక్షకు ఇవ్వాలి.

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గారు దీన్ని నాలుగు గోడల మధ్య వ్యవహారమని ప్రకటించడమంటే జరిగింది వాస్తవమని అంగీకరించినట్లే. జరిగింది వాస్తవమని తేలితే చర్య తీసుకుంటామని గతంలో ప్రకటించి వున్నారు. మాటకు కట్టుబడి తక్షణం చర్య తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

పార్లమెంట్ సభ్యునిగా కొనసాగే నైతిక అర్హతను మాధవ్ కోల్పోయారు. కావున తక్షణం ఆయన రాజీనామా చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి